జోరుగా అక్రమ ఇసుక రవాణా

ఇసుకపై ఆంక్షలు ఎత్తేసారంటూ ప్రచారం

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు :ఎస్ఐ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: కాదేది అనర్హం అక్రమ ఇసుక రవాణాకు. ఏదైనా అక్రమ వ్యాపారులు అనుకూలంగా మార్చుకోవడంలో వాళ్లకు వారే సాటి. కొత్త ప్రభుత్వం కొలువుతీరిన తరుణంలో అక్రమ ఇసుక రవాణాదారులు కొత్త పుకార్ను ప్రజల్లోకి విస్తరింపచేశారు. ప్రభుత్వం ఇసుక రవాణాపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసిందని. ఎంత ఇసుకైనా ట్రాక్టర్లతో రవాణా చేసుకోవచ్చని అధికారులు అప్రమత్తంగా లేని సమయంలో పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్నారు. ఈ విషయంపై స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుదు ను. ప్రశ్నించగా అక్రమ ఇసుక రవానా పై ఎటువంటి సడలింపులు లేవని. ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు ఎటువంటి పుకార్లను నమ్మొద్దని ఆయన తెలిపారు.

దేవుడు మాణ్యం భూములు పక్కదోవ పట్టకుండా సర్వేలుండాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో బినామి భూములు, దేవుడు మాణ్యం భూములు రెవెన్యూ ఉన్నత అధికారులు పెత్తందారుల చేతులమీదకి వెళ్లకుండా కాపాడాలని, వీలైతే నిరుపేదలకు పట్టాలు పంపిణి చేసి పేద వారి బతుకులను మెరుగుపరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మిరమణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ.... పెద్దందారుల చేతుల్లోకి విలువైన ప్రభుత్వ భూములు వెళ్లిపోతుంటే రెవెన్యూ అధికారులు చూస్తూ ఉండిపోవడంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచినట్లు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు అలసత్వం వల్ల దేవుడు మాణ్యం భూములు, ఇనామి భూములు ఎక్కడికక్కడ రియలస్టేట్ దారులకు కొంతమంది గ్రామాల్లో పెత్తందారులు తప్పుడు సర్వే నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ లు కూడా జరిగిపోయాయి అని అన్నారు.ఇప్పుడు ఉన్న కూటమి ప్రాభుత్వం అటువంటి భూములు పై దృష్టిలో పెట్టి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చి దేవుడు మాణ్యం భూములపై రియలస్టేట్ దారులు ఎవరయినా ఉంటే చర్యలు చేపట్టాలని, సి పి ఐ భారత కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. పేద వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ యంత్రాంగాలు పని చెయ్యాలని రెవెన్యూ ఉన్నత అధికారులను సి పి ఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి. రమణ ఒక ప్రకటన లో విలేకర్ల తో తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య నివారణకు సమాజంలో ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాల్లోనూ ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మాజీ సైనికుల సైనిక సంఘం అధ్యక్షులు రేవళ్ళ కిరణకుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆపరేషన్ టీ ప్లాంట్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి చేతుల మీదుగా బాదం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లాలం మాట్లాడుతూ అందరూ తమ వంతు బాధ్యతగా భావించి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఈ భూమిని చల్లదనం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో బొబ్బిలిని ఒక గ్రీన్ సిటీగా తయారు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో బొబ్బిలి మాజీ సైనికులు, గ్రీన్ బెల్ట్ సొసైటీ సభ్యులు,ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు మరియు కళాశీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

అలమండ పశువుల సంత పై చర్యలు తీసుకోండి

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన గో సంరక్షణ సమాఖ్య

విశాలాంధ్ర -జామి:మండలంలోని లొట్లపల్లి పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న అలమండ పశువుల సంతను ఇటువంటి అనుమతులు లేకుండా దర్జాగా కొనసాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లొట్లపల్లిలో ప్రతి ఆది, సోమవారాలు అతిపెద్ద స్థాయిలో పశువుల సంతను నిర్వహిస్తున్నారని, ఈ సంత నిర్వహణకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, సదుపాయాలు లేకపో యినా స్థానిక అధికారుల అండదండలతో నిర్వాహకులు కొనసాగిస్తున్నా రన్నారు. ఈ సంతపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సంత నిర్వాహకులతో అధికారులు కుమ్మక్కయ్యారని, అందుచేతనే వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికారులపై గతంలో పిర్యాదు చేశామన్నారు. వెంటనే సంత అనుమతులు పై పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి.ఆర్ సత్యనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజకుమారి, పైడితల్లి, నీలాపు దేవి, ప్రశాంత్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చదవడం-మాకిష్టం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాలయం లో చదవడం మాకిష్టం కార్యక్రమం లో భాగంగా ఆదివారం తెర్లాం శాఖా గ్రంధాలయం లో విద్యార్థులకు బాలమిత్ర కథలు చదివించడం చెప్పడం జరిగింది. చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు పద్యములు జీవిత చరిత్రలు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి 10 మంది పిల్లలు పాల్గొన్నారు అని స్థానిక గ్రంధాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి తెలిపారు.

నేటి నుంచి రూ.4వేల పింఛను పంపిణి

- బకాయిలతో సహా ఎన్‌టిఆర్ భరోసా చెల్లింపు
- ఉ. 6 గంటల నుంచే ఇంటింటి పంపిణీ ప్రారంభం
- 2,81,713 లబ్ధిదారులకు రూ.186.87 కోట్లు చెల్లింపు

విశాలాంధ్ర-విజయనగరం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు తొలి సంతకం చేసిన పింఛన్ల పెంపు నేటినుంచి అమల్లోకి వస్తోంది. సోమవారం ఉదయం 6 గంటలు నుంచే పెరిగిన పింఛన్ ఇంటింటి పంపిణీ ప్రారంభమవుతుంది. దీనికోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లను చేసింది. సచివాలయ సిబ్బందితోపాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ వచ్చి పింఛన్ సొమ్ము పంపిణీ చేయనున్నారు. మొదటిరోజే లబ్ధిదారులందరికీ పింఛన్ అందించాలన్న ఉద్దేశ్యంతో, దానికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించారు. ఎన్‌టిఆర్ భరోసాగా పేరు మారిన ఈ పథకం క్రింద చెల్లించే సామాజిక పింఛన్ మొత్తం భారీగా పెరిగింది. రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెరిగింది. పింఛన్ పెంపును 2024 ఏప్రెల్ నుంచీ వర్తింపజేస్తూ ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడంతో, మూడు నెలల బకాయితో కలిపి, ఈ నెల ఒకేవిడతగా రూ.7వేలు చెల్లించనున్నారు. ఈ ఎన్‌టిఆర్ భరోసా పథకం ద్వారా జిల్లాలో 2,81,713 మంది పేదలకు లబ్ధి చేకూరుతోంది. పింఛన్ పెంపు వల్ల వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, రంగస్థల కళాకారులు, హిజ్రాల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. వీరికి మూడు నెలల బకాయిలతో కలిపి ఈ జులై 1 నుంచి పింఛన్ అందుతుండటంతో, వీరి ఆనందానికి అవధులు లేవు. దివ్యాం గులకు ఇచ్చే పింఛన్‌ను రూ.3వేలు నుంచి, కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా రూ.6వేలకు పెంచారు. వీరికి కూడా నేటి నుంచి ఈ పెంపు వర్తిస్తుంది. పూర్తిగా అంగవైకల్యం (మంచం, కుర్చీకి పరిమితమైనవారు) ఉన్నవారికి, బోదకాలు వ్యాధిగ్రస్తులు, కిడ్నీ, కాలేయ మార్పిడి జరిగినవారికి ఇస్తున్న నెలవారీ పింఛన్‌ను రూ.5వేలు నుంచి రూ.15వేలకు పెంచారు. జిల్లాలోని మొత్తం 15 కేటగిరీలకు చెందిన 2,81,713 మంది పింఛన్ దారులకు, గత మూడు నెలల బకాయిలతో కలిపి సుమారు రూ.186.87 కోట్లు పంపిణీ చేయనున్నారు. సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఈ పంపిణీ జరగనుంది. దీనికోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో సుమారు 5,420 మంది ప్రభుత్వ సిబ్బంది భాగస్వాములు కానున్నారు. ఒక్కో ఉద్యోగి సుమారు 50 నుంచి 60 మంది ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేస్తారు.

పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్

జిల్లాలో సోమవారం ఉదయం 6 గంటలు నుంచే పింఛన్ పంపిణీ ప్రారంభమవుతుంది. దీనికోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. పింఛన్ సొమ్ము కూడా ఆయా అధికారులవద్ద ఇప్పటికే పంపిణీకి సిద్దంగా ఉంది. మొదటిరోజే శతశాతం పంపిణీ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. దీనికోసం జిల్లా స్థాయిలో ఒక మోనటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసి, పింఛన్ పంపిణీని పర్యవేక్షిస్తాం.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో గల తారకరామా కాలనీకి చెందిన బొబ్బిలి రాజుల వీరాభిమాని , మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు ఎన్నా.వెంకట గోపాలకృష్ణ చిన్న కుమారుడు హేమా సుందర్ విశాఖ పట్నంలో ఏసి పనులు చేస్తూ ప్రమాదవశాత్తు జారీ పడి మృతి చెందాడు. ఆదివారం కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీనాయన) మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు తండ్రి ఎన్నా బాబు కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి కోరారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE CUM M.A.C.T. AT: VISAKHAPATNAM

M.O.P. 160/2023

Between:

Pappala Nageswara Rao & others ...Petitioners

And

Gudise Praveen Kumar & others ...Respondents

NOTICE

To,

R-1: Gudise Praveen Kumar, S/o. Raviprasad Babu, aged about 39 years, Driver of the Bus bearing No. AP35Y1100, R/at House of owner of the Bus Solipuram Bhoopal Reddy, D.No.6-103, Patadupaada, Bondapalli, Vizainagaram-535003

R-2: Solipuram Bhoopal Reddy, S/o. Manikya Reddy, Owner of the Bus bearing No. AP35Y1100, Rest-do-

Please take Notice that the above named petitioners are filed the above case against both of you & others for claiming compensation due to death of Pappala Jithendra in a Road Accident caused by your vehicle 1st of driver & 2nd one is owner of the Bus No. AP35Y1100 and the above matter stands posted to **02-08-2024** for both of you are appearance on that day you are personally or through Advocates attend before this Hon'ble Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

M.R.K. APPA RAO & MALLA ANUSHA

Advocates, Visakhapatnam.

Cell: 9440330968 / 9966740259

గత ఐదేళ్ళలో 'వంశధార'ను నిర్వీర్యం చేసిన వైసీపీ

- వ్యవసాయశాఖలో రూ.37వేల కోట్లు అప్పు వుంది
- మినరల్ అభివృద్ధి నిధులు రూ.50లక్షలు మంజూరు చేసిన కలెక్టర్
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర -నరసన్నపేట: రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని, శ్రీకాకుళం జిల్లాలోని వంశధార సాగునీటి కాలువలను గత ఐదేళ్ళ కాలంలో వైసిపి ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్వీరం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని వంశధార, నీటిపారుదల, ఆర్.డబ్ల్యు.ఎస్ జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశానని, గల్లా పెట్టి వైసిపి ప్రభుత్వం ఖాళీ చేసిందని, నా వ్యవసాయ శాఖలో సుమారు రూ.37వేల కోట్లు అప్పులో వుందని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడితే మినరల్ అభివృద్ధి నిధులు రూ.50లక్షలు మంజూరు చేశారని, దీనితో వంశధార కుడి కాలువ పరిధిలో శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, పాతపట్నం నియోజక వర్గాల్లో అవసరమైన సాగునీటి కాలువ పనులు ప్రారంభించి, 1.50 లక్ష ఎకరాలకు సాగునీరు అందించటమే కాకుండా, ముందుగా పలాసలోని శివారు భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో రేపు(సోమవారం) 6.30గంటలకు ఎడమ కాలువ ద్వారా పలాసలోని శివారు భూములకు సాగునీరు విడుదల చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా జిల్లాలోని వంశధార సాగునీరు పొలాలకు అందించే క్రమంలో సుమారు రూ.353 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు ప్రతిపాదనలు తయారు చేయగా, ఈ నిధులును కూడా మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. జిల్లాలోని అందరి ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పరచి, పలాస నియోజక వర్గంలోని శివారు భూములకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలోని పిల్లకాలువల పనులకు డ్వామా శాఖాధికారులు ప్రతిపాదనలు వేసి, జంగిల్ చేయాలని, ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు వంశధార నది ద్వారా సాగునీరు అందిస్తామని, దీనితో పాటు లిఫ్ట్ ఇరిగేషన్‌లు వున్నాయని, గత ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు ఒక మంత్రి, ఒక ప్రజాప్రతినిధి కలిసి ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించటం భాధ, ఆవేదన కల్గివుందని, వీటిపై జిల్లా అధికారులు ఒక కేసు కూడా నమోదు చేయలేదని అన్నారు. గత ఐదేళ్ళలో సాగునీటి కాలువల పరిస్థితిపై వంశధార అధికారులతో సమావేశాన్ని వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, రైతులు అందరి సలహాలు తీసుకొని, జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలకు సాగునీటి విషయమై న్యాయం చేస్తానని మంత్రి, అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు, బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, కోటబొమ్మాళి పిఏసియస్ అధ్యక్షులు, కింజరాపు హరివరప్రసాద్, వంశధార అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు

మరువాడ సర్పంచ్ సూరాడ

విశాలాంధ్ర- సంతబొమ్మాళి: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పి న విధంగా మొదటి నెలలోనే పెంచిన పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అంద జేయడం హర్షణీయమని మరువాడ సర్పంచ్ ధనలక్ష్మి దాసురాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం సంతబొమ్మాలి మండలం మరువాడ పంచాయతీలోని ప్రజా వేదిక వద్ద పెన్షన్ లబ్ధిదారులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ భీమారావు, మాజీ సర్పంచ్ నూకయ్య, కొర్లయ్య, నీలవేణి, శ్రీరాములు, వార్డ్ మెంబెర్స్, యువకులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పంపిణీ

విశాలాంధ్ర -టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పండగ వాతావరణంలో అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రూ.3వేలు పింఛను పెంచడానికి గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు వ్యవధి తీసుకొందని, నేడు నేరుగా రూ.4వేలు పెన్షన్ తో పాటు గత మూడు నెలలు బకాయిలతో కలిపి రూ.7వేలు అందిస్తామని మంత్రి తెలియజేశారు.

ఆదివాసీ భాష, సంస్కృతి, హక్కుల రక్షణకై పోరాడదాం

అఖిల భారత ఆదివాసీ వేదిక పిలుపు

విశాలాంధ్ర -మందస: ఆదివాసీల అస్తిత్వాన్ని, భాషా సంస్కృతులను రూపుమాపి మెజారిటీ సమూహాల సంస్కృతి పేరిట ఆర్ ఎస్ ఎస్ బిజెపి నేతృత్వంలోని భారత పాలకులు సాంస్కృతిక దాడికి పాల్పడుతున్నారని, మన భూములు, మన అడవులు, మన సహజ వనరుల రక్షణ కోసం ఆదివాసీ ప్రజలు ఐక్యంగా కదలాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందని అఖిలభారత ఆదివాసీ వేదిక (ఏఐటీఎఫ్) జిల్లా కమిటీ నాయకులు ఎస్. పున్నయ్య, ఎస్ రాజారావు, ఎస్. దశరథ, ఎస్ .మోహన్ రావు, ఎస్. వాసుదేవరావు, అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్)జిల్లా కమిటీ నాయకులు గొరకల బాలకృష్ణలు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం ఆదివాసి కొండలోగాం గ్రామంలో కామ్రేడ్ సవర చిలకమ్మ స్మారక స్తూపం ఆవరణలో నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 168 సంవత్సరాల క్రితం ఆదివాసీల చారిత్రాత్మక తిరుగుబాటు పోరాటంలో అమరులైన ఆదివాసీ బిడ్డలు సిద్దూ కానూ నాయకత్వంలో అనేక మంది ఆదివాసీ అమరుల త్యాగాలను స్మ రించుకుంటూ ఆదివాసి సామాజిక ఆర్థిక సంస్కృతిపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ సార జగన్ మాట్లాడుతూ హిందుత్వ వాద ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థలూ హిందూ రాష్ట్రం పేరుతో మనల్ని మత ప్రాతపదికన విభజించి హిందుత్వీకరణ చేయటానికి ప్రయత్నిస్తున్నాయనీ, ఇటీవల కాలంలో మణిపుర్ లో ఆదివాసీ వ్యతిరేక విచ్ఛిన్నకర రాజకీయాలను చూస్తున్నామన్నారు. మావోయిస్టులను ఎదుర్కొనే పేరుతో భద్రతాదళాలు చత్తీస్ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలను మూకుమ్మడిగా చంపుతున్నాయనీ ఇవన్నీ కూడా ఆదివాసీ సామాజిక నేపథ్యం కలిగిన మహిళ భారత రాష్ట్రపతిగా కొనసాగుతున్న కాలంలోనే జరుగుతున్నాయనే విషయాన్ని గమనించాలన్నారు. ప్రజలు సంఘటితపడి సమరశీలంగా ప్రతిఘటనోద్యమాలను నిర్మించడం ద్వారానే ఈ దోపిడీ విధానాలకు అడ్డకట్ట వేయగలమన్నారు.

ఉప తహశీల్దార్ మృతిపై సివిల్ సప్లై హమాలీ సంతాపం

విశాలాంధ్ర -శ్రీకాకుళం: ఉపతహశీల్దార్ మృతిపై జిల్లా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదివారం సంతాపం తెలిపారు. కోటబొమ్మాళి మండలం, నీలంపేట గ్రామానికి చెందిన రొక్కం శ్రీనివాసరావు శుక్రవారం అనారోగ్య కారణాల వలన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సివిల్ సప్లై డీఎం కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు హమాలీల సమస్యలు సత్వరమే పరిష్కరించి వారి మన్ననలు చూరగొన్నారు. సివిల్ సప్లై యూనియన్ నాయకులు కోటబొమ్మాళి మండలం, నీలంపేట గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. సంతాపం తెలియజేసిన వారిలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిక్కాల గోవిందరావు, కెంబూరు శ్రీమన్నారాయణ, ఖల్‌నాయక్, రాము, ప్రసాద్, లబ్బ శ్రీను, గౌరి, దుర్యోధన, సత్యం, కామరాజు, తదితర హమాలీ కార్మికులంతా అతనికి నివాళులు అర్పించి, వారికి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

మంత్రి అచ్చెన్న కు టీడీపీ నాయకుల సన్మానం

విశాలాంధ్ర -సంతబొమ్మాలి: ఈ మండలం లక్కివలస పంచాయతీకి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పిట్ట రాజులు ఆధ్వర్యంలో ఆ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ మాత్యులు కింజరాపు అచ్చేనాయుడుకు ఘనంగా సన్మానం చేశారు. మంత్రి పదవి లభించిన తరువాత మొదటిసారి ఈ ప్రాంతానికి రావడంతో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సాలువ పూలమాలలతో సన్మానించినట్లు పంచాయతీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పిట్ట రాజులు తెలిపారు. ఆయనతోపాటు లక్కీవలస, పిట్టవానిపేట, గులుగువానిపేట, గెద్దలపాడు తదితర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

టీం మెంబర్స్ ద్వారా జిల్లా అభివృద్ధి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-నరసన్నపేట: జిల్లాలోని 8నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలందరం టీమ్‌మెంబర్స్‌గా ఏర్పడి, శ్రీకాకుళం జిల్లాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని, ఎంపి. కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వంశధార సాగునీటి కాలువలపై జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాకు ఎప్పుడూ రానటువంటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా నేడు అవకాశం వచ్చిందని, దేశంలో మొత్తం 157 ఎయిర్‌పోర్టులున్నాయని, ప్రతీ రోజూ ఒక కోటికి పైగా ప్రయాణీకులు విమానాల్లో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. చాలా పెద్ద డిపార్ట్‌మెంట్ అయిన విమానయాన శాఖపై పట్టు సాధించటానికి తీవ్రమైన కృషి చేస్తున్నానని అన్నారు. దీనివలన నాకు ఇబ్బందికరంగా వున్నా రైతుల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని, వంశధార శాఖలో లోపాలుంటే అధికారులు సరిదిద్దుకోవాలని తెలిపారు. జిల్లాలో లక్షలాది మంది రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఇలాంటి సమావేశాలు ఎన్ని పెట్టుకున్నా వృధాయేనని, అధికారులు మా మన్ననలు పొందాలన్నా, గౌరవం మాదగ్గర కావాలన్నా చిత్తశుద్ధితో సాగునీటి కాలువలపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, అధికారులు వున్నారు.

విశాలాంధ్ర - విజయనగరం
పేజి : 2
సోమవారం 1, జులై 2024

ప్రజల మీద భారాలకు సిద్ధమైన మోడీ ఎన్డీఏ ప్రభుత్వం : సిపిఎం

విశాలాంధ్ర-బొబ్బిలి: ఎన్నికల్లో ఎన్డీఏ పార్టీలకు వేల కోట్ల రూపాయలు అంబానీ ఇచ్చారు. వెంటనే అంబానీ రుణం తీర్చుకోవడానికి జియో చార్జీలు భారీగా పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది ప్రజలను మోస గించడమే అని సిపిఎం పట్టణ కార్యదర్శి పి. శంకర్రావు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ లను నాశనం చేసి ప్రజల కష్టార్జితాన్ని అంబానీకి కట్టబెట్టడానికి జియో చార్జీలు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. టెలికాం స్పెక్ట్రమ్ లు చౌకగా టెండర్లు జియోకి కట్టబెట్టి ధరలు మాత్రం ఇష్టానుసారం పెంచుకోవడానికి మోడీ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏకు మద్దతు తీస్తున్న తెలుగుదేశం, జనసేన వైసిపి పార్టీలు ప్రజల పక్షం ఉంటారా మోడీ పక్షం ఉంటారా ఆలోచించాలని అన్నారు. దేశభక్తులైన ప్రజలందరూ జియో నుండి బిఎస్ఎన్ఎల్ కు మారిపోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి. యుగంధర్, వెంకటి పాల్గొన్నారు.

యోగా జీవితంలో ఒక భాగం కావాలి
యోగా నిపుణులు గవిడి సుజాత

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ప్రభుత్వ జీవీర్ కాలేజ్ క్రిడా మైదానం ఆవరణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలో శిక్షణ తీసుకుంటున్న యువతకు ఆశయ యూత్ అసోషియేషన్ మరియు శ్రీ చైతన్య యోగా సెంటర్ వారి ఆధ్వర్యంలోలియువతకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు శ్రీ చైతన్య యోగా సెంటర్ నిర్వహిస్తున్న మహిళా నిపుణులు గవిడి సుజాత హాజరయ్యారు యువత కు యోగా మేడిటేషన్ ద్వారా అనేక విషయాలు యువత కు.వివరించారు ఈవిధంగా అమె మాట్లాడుతూ ప్రతి రోజు క్రమ తప్పకుండా యోగా చేయాలని యోగ. ద్వారా మానసికంగా వుండడంతో పాటు మైండ్ పవర్ పేరుగుతుంది,. అసనాలుశ్వాస క్రియ మేడిటేషన్ యువతతో నేర్పించారు ప్రతి రోజు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతి సమస్యకు ఒక పరిష్కారం. వుంటుంది అని కష్టపడి తత్వం. వుండాలని అనుకున్న లక్ష్యం సాధించాలంటే సాధన చేయాలని ఒక గమ్యం చేరాలంటే ఎన్నో ఎదుర్కొంటు మనం అనుకుంది సాధించాలని అందుకు యోగ చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్. బి. నవీన్, యువత పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంఈఓ 2 మండా ప్రసాద్ రావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: ఎంఈఓ 2 మండా ప్రసాద రావు ఆదివారం నాడు మెరకముడిదాం మండల పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఎంఈఓ 1 చంద్రశేఖర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాయితీకి పట్టం కట్టి నియమ పాలనతో నిబద్ధతకు విలువ నిచ్చిన అంకిత భావాలకి ఆసరాగా నిలిచి ఉపాధ్యాయులను ఉచిత రీతిలో గౌరవించి అందరకు ఆధార అభిమానాలు పంచిన ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని సమాజ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రధాన ఉపాధ్యాయులు తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య విధాత అభయ ప్రదాత వైద్యుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమాజంలో వైద్యుడు ఆరోగ్య విధాతగా అభయ ప్రదాతగా నిలిచి ఉన్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెసి నాయుడు పేర్కొన్నారు .ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ లో గల గురజాడ విద్యాసంస్థల నందు జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్నవారికి సరైన చికిత్స చేసి ప్రాణాలను కాపాడే వైద్యులను భగవంతుడితో సమానంగా గౌరవిస్తారని ,తల్లిదండ్రులు జన్మనిస్తే ,వైద్యులు పునర్జన్మని ఇస్తారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్ అందించిన సేవ, రోగి మనోఫలకంపై శాశ్వతంగా ముద్రించబడుతుందని అన్నారు. యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ జాడా, ఆర్థోపెడిక్ డాక్టర్ భూపతి మాట్లాడుతూ మందులు రోగాలను నయం చేస్తాయి గాని ,వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరని అన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జి సన్యాసమ్మ మాట్లాడుతూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి కోవిడ్ సమయంలో సేవలందించిన వైద్యుల విధి నిర్వహణ గురించి వైద్యుల చిత్తశుద్ధి గురించి ప్రస్తావించారు. సంఘం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్, సుభద్ర దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులను ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ ,రచయిత కాగుపాటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి తిరువీధోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని దాసన్నపేట శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవం వచ్చే నెల 7న జరుగనున్న నేపథ్యంలో ఆదివారం శ్రీ స్వామి వారికి పలువురు దాతలు, స్థానికులు 13లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన పెద్దరథాన్ని, సంతపేటకు చెందిన శ్రీ జగన్నాథ స్వామి వారి భక్తులు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి తిరువీ ధోత్సవం నిమిత్తం ఆలయానికి బహూకరించారు.దేవస్థానం ఎసి ఇఓ.డివివిప్రసాదరావు పర్యవేక్షణలో మంగళవాద్యాలనడుమ దాసన్న పేట శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయం వద్ద నిలిపిన రథాల కు ఆలయ ప్రాంగణంలో పుణ్యాహవచనం,పూజలు, శాంతి హెూమం నిర్వహించారు. అనంతరం. రథచక్రాలకు సంప్రోక్షణలు చేసికొబ్బరి కాయ కొట్టి,మంగళహారతులు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు రాకురితి రామక్రుష్ణాచార్యులు, దేవస్థానం వేదపండితులు, సీనియర్ సూపరిం టెండెంట్ సహాయకులు ఏడుకొండలు , సిబ్బంది, దాతలు పాల్గొన్నారు. దాతలకు దేవస్థానం తోపాటు భక్తులు కృతజ్ఞ తలు తెలిపారు. గత కొన్నేళ్లుగా పెద్దరథం పూర్తిగా పాడయినందున శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తులు బల్లలేవేదిక కావడం శోచనీయం అయినవిషయం విదితమే. ఈఏడాదినూతనంగా ప్రత్యేక రథాలపై శ్రీ స్వామి వారు దర్శనం ఇస్తారనితెలియడంతో భక్తులు రథాలనుతిలకించడానికి విచ్చేసి హర్షం ప్రకటించారు.

భూసేకరణ కార్యాలయం బొబ్బిలి లో... సిబ్బంది విధులు విజయనగరంలో...!

-గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణ పనులు పూర్తయిన విజయనగరంలోనే సిబ్బంది విధులు

-ఇది బొబ్బిలి భూసేకరణ కార్యాలయం సిబ్బంది తీరు

విశాలాంధ్ర-బొబ్బిలి: ఉమ్మడి విజయనగరం జిల్లాలో శాశ్వత భూసేకరణ కార్యాలయం సుమారు 30 సంవత్సరాల కిందట ఆర్టీసీ కాంప్లెక్స్ దరి శిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఇరిగేషన్ సూపరింటెండెంట్ కార్యాలయ పరిధిలో అప్పటి ప్రభుత్వం భూసేకరణ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యాల యం ద్వారా వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్, తోటపల్లి ప్రాజెక్ట్, కంచర గడ్డ, తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్ట్, తదితర ప్రాజెక్టులకు అవసరమైన భూములను అప్పట్లో ఈ కార్యాలయం సిబ్బంది ద్వారా భూసేకరణ విధులు నిర్వర్తించేవారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బొబ్బిలి భూసేకరణ కార్యాలయ సిబ్బంది డిప్యూటీ కలెక్టర్, ఇద్దరు డిప్యూటీ తాసిల్దార్లు, ఇరువురు సీనియర్ సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్, ఇరువురు అటెండర్లు విధులు నిర్వహించేవారు. ఈ సిబ్బందిని బొబ్బిలి కార్యాలయం నుండి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ భూసేకరణ పనులు కోసం విజయనగరం కలెక్టరేట్ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భూసేకరణ కార్యాలయం లో విధులు నిర్వహించాలని సిబ్బందిని తరలించి , బొబ్బిలి భూసేకరణ కార్యాలయంను పూర్తిగా మూసివేశారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ భూసేకరణ పనులు పూర్తి అయినా జిల్లా రెవెన్యూ అధికారులు బొబ్బిలి కార్యాలయమునకు తిరిగి విధుల కోసం పంపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.బొబ్బిలి భూ సేకరణ కార్యాలయంలో భూసేకరణ లో భూములు ఇచ్చిన రైతులకు అవసరమైన రికార్డులు, కోసం బొబ్బిలి నుండి విజయనగరం వెళ్ళి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు రైతులు, రైతు సంఘాలు నాయకులు అధికారులు తీరుపై మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి, బొబ్బిలి భూసేకరణ కార్యాలయం సిబ్బందిని విజయనగరం నుంచి బొబ్బిలి భూసేకరణ కార్యాలయం కు పంపించి రైతులకు న్యాయం చేయాలని రైతులు , రైతు సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బొబ్బిలి పట్టణం షిరిడీ సాయిబాబా కార్యాలయం దారిలో భూసేకరణ కార్యాలయం సిబ్బంది గత 5 సంవత్సరాల గా విజయనగరం లో విధులు నిర్వహిస్తు బొబ్బిలి కార్యాలయం మూతపడింది. ఇది భూసేకరణ కోసం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల కొరకు బొబ్బిలిలో ఏర్పాటు చేయబడ్డ ఒక పర్మనెంట్ కార్యాలయం. విజయనగరం జిల్లా లో ఏకైక భూసేకరణ కార్యాలయం బొబ్బిలి లోనే అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. భోగాపురం విమానాశ్రయం భూసేకరణకు ఆ మండలం కి దగ్గరలో ఉండాలన్న కారణం తో కార్యాలయం సిబ్బందిని విజయనగరం కలెక్టర్ కార్యాలయం లో తాత్కాలికం గా ఏర్పాటు చేశారు. ఆ విధులు పూర్తి అయినప్పటికీ బొబ్బిలి కార్యాలయ సిబ్బందిని అక్కడే ఉంచారు. పాత రికార్డుల కోసం బొబ్బిలికార్యాలయం కి తిరుగుతున్నా కార్యాలయం తెరచి ఉండదు.

నేడు మండలంలో 9297మందికి పింఛన్ల పంపిణీ

పండగ వాతావరణంలో పంపిణీ

విశాలాంధ్ర-జామి:రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మొదటిసారిగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్ల పంపిణీ నేడు జరగనుంది. ఈపథకంలో భాగంగా మండలంలో అన్ని రకాల పింఛన్లు కలిపి మొత్తం9297 మంది లబ్దిదారులు ఉన్నారు. వీరికిగాను మొత్తం రూ. 6,12,18,500లను అందజేయనున్నారు. మండ లంలో మొత్తం 20 సచివాలయాలు ఉండగా వాటిలో పనిచేస్తున్న సిబ్బందితో ఈనెలనుంచి పింఛన్ల పంపిణీ జరగనుంది. ప్రతీ ఇంటికి వెళ్ళి లబ్దిదారునికి పింఛన్ అందజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు ఇప్పటికే పింఛన్ల నగదును ఆయా సిబ్బందికి అందజేసారు. ఈనెల 1వ తేదీన ఉదయంనుంచే పింఛన్ల పంపిణీ మొదలు పెట్టనున్నారు.

పండగ వాతావరణంలో పంపిణీ..

ఈనెలలో ప్రతీ లబ్దిదారునికి పెంచిన వెయ్యిరూపాయలతోపాటు గత మూడునెలలుగా నెలకు వెయ్యి చొప్పున కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీ మేరకు అదనంగా మూడునెలలకు మూడువేలు కలిపి మొత్తం 7వేలు ఇవ్వనున్నారు. దీంతో లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. సాదారణ పింఛన్లతోపాటు వికలాంగులకు నెలకు రూ.6వేలు, కిడ్నీ,గుండె వంటి మార్పిడి వ్యాధుల వారికి నెలకు 10వేలు, దీర్ఘకాలిక వ్యాధుల వారికి నెలకు రూ.15వేలు ఇవ్వనున్నారు. నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామాలలో పండగ వాతావరణంలో నిర్వహించ నున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో తెలుగు దేశం పార్టీ నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. స్థానిక సచివాలయ సిబ్బందితో పాటు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక పింఛన్ల పంపిణీని పర్యవేక్షించేందుకు సచివాల యాల వారీగా మండల స్థాయి అధికారులను నియమించారు.

ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ దంపతులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని ఆతవ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, గ్రామస్తులు గొంప రమణ సారథ్యంలో శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల బుచ్చి రాంప్రసాద్ దంపతులను పుష్పగుచ్ఛం అందించి దుశాలువా కప్పి దంపతుల చిత్రపటాన్ని ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఆదివారం ఆతవ గ్రామ దేవతకు పసుపు కుంకాలతో మొక్కుబడిని పురస్కరించుకొని ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించడంతో పార్టీ నాయకులు కార్యకర్తల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేశారు.ఈ సందర్భంగా పలువురు మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచినందుకు ఆనందంగా ఉందని అలాగే నియోజకవర్గాన్ని మంచి అభివృద్ధి చేసే దిశగా చొరవ చూపిస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో పాటు ఆ భగవంతుని కృప ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, విశాఖ పార్లమెంటు వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జున్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, వేచలపు జగ్గీ బాబు,గోగాడ జగన్నాథం నాయుడు,గుంటపల్లి దేముడు నాయుడు,దుల్ల వెంకటరావు, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, కోలా అప్పల సత్యం,నిరుజోగి బంగారునాయుడు,భోజంకి మహేష్,గుమ్మడి గణేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు సంఖ్యని పెంచాలి
డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఉపాధ్యాయ పోస్టులు సంఖ్యని పెంచాలని భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము డిమాండ్ చేశారు. ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎల్ బి జి భవనంలో జరిగింది .. ఈ సందర్భంగా వై రాము మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు భర్తిలో ఎస్ జి టి సంఖ్య తక్కువగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు.. ముఖ్యంగా శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, ఉమ్మడి జిల్లా నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.. గత ప్రభుత్వం మూసివేసిన పాఠశాలలను తెరిపిస్తే ఈ పోస్టుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. అదేవిధంగా గత ఏడు సంవత్సరాలు డీఎస్సీ లేనందువలన వయోపరిమితిని 47 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లాలోని నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా సిహెచ్ హరీష్, ఎన్నికయ్యారు. కో కన్వీనర్ గా బి. సతీష్, టి .నాయుడు, ఎం.గణేష్ ఎన్నికయ్యారు.. కమిటీ సభ్యులు తిరుపతి , జయరాం చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

మండల పరిషత్ నిధులు పంపిణీలో ఎంపీపీ వివక్షత

సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం విడుదల చేస్తున్న మండల పరిషత్ నిధులను ఎంపీటీసీలకు సమాన ధోరణిలో నిధులు ఇవ్వకుండా మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు,వివక్షత చూపుతున్నారని నీలకంఠరాజపురం, సింగరాయి, ఆరిగి పాలెం,బానాది,ఎంపీటీసీ సభ్యులు వేచలపు వెంకట చిన రాము నాయుడు, రాయవరపు రాజీవ్, తొండవరపు వెంకటరమణ, గొంప తులసీలు సమావేశంలో ఎంపీపీపై ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్) అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కామేశ్వరి విధుల నిర్వహణ గర్భిణీలకు, చిన్నపిల్లలకు పౌష్టికా హారాల పంపిణీపై సమావేశంలో ప్రస్తావించగా నీలకంఠ రాజపురం గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం -2 భవనం నిర్మాణం చేపట్టి ఐదేళ్ళు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆ భవన నిర్మాణం పూర్తి కాక అసంపూర్తింగానే ఉందని తద్వారా పిల్లలు ఇబ్బందులకు గురవుతు న్నారని నీలకంఠ రాజపురం ఎంపీటీసీ సభ్యులు వి.వి.చినరాము నాయుడు సభ దృష్టికి తీసుకురా గా నిధులు లేమీ కారణంగా పనులు చేపట్టలేకపోయామని సూపర్వైజర్ సమాధానం ఇచ్చారు. దీంతో ఎంపీ టీసీ సభ్యులు చినరామనాయుడు కలగజేసుకుని నిధులు లేకపోతే మండల పరిషత్ నిధుల నుండి ఎంపీపీ ద్వారా మంజూరు చేయించి పనులు పూర్తి చేయాలని అలాగే ఎంపీపీ కూడా తనకు అనుకూరులను ఒకలాగా మిగతా వారిని ఒకలా గా చూడడంతో ఎంపీటీసీలమైన మా గ్రామాల్లో మేము ఏ పనులు చేయించలేక పోయామని, అలాగే మాకు తెలియకుండా గ్రామాల్లో కొన్ని పనులు చేయించడం ఎంతవరకు సబబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే సింగరాయి అరిగిపాలెం బానాది ఎంపీటీసీలు కలుగజేసుకొని ప్రజాస్వామ్యంలో మేము కూడా ప్రజలచే గెలుపొందిన వారిమేనని మండల పరిషత్ నిధులతో మా గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవాలని వివక్షత చూపి మాకు అన్యాయం చేయడం తగదని సభలో ధ్వజమెత్తారు.ఈ విషయంపై నాడు జిల్లా పెద్దలతోపాటు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళి సమస్యలపై చర్చించినప్పటికీ ఎంపీపీ తీరు మారకపోగా వేరే పార్టీలో గెలిచిన ఎంపీటీసీలు లాగా చూడడం తగదని తొండవరపు వెంకట రమణ రాయవరపు రాజీవులు అన్నారు. ఇప్పటికైనా ఎంపీపీ తీరు మార్చుకొని నిధుల విడుదలలో సమాన భావంతో మసులుకోవాలన్నారు. దీనిపై స్పందించిన ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు నిధుల పంపిణీ విషయంలో ఏ సభ్యులను నేను తక్కువ ధోరణిలో చూడలేదని ఆయా గ్రామాల అవసరం నిమిత్తమే నిధులు ఇవ్వడం జరిగిందని ఇలా కావాలని రాద్ధాంతం చేయడం తగదన్నారు. అనంతరం పలు శాఖల వారీగా సమావేశం నిర్వ హించి ప్రస్తుత చేసినవి ఇంకా చేయాల్సిన పనుల పై సభలో చర్చించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శానాపతి అప్పారావు,వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరరావు దాయరి ముత్యాలమ్మ, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎం జగబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లతోపాటు ఎంపీడీఓ కే.నిశ్చల, తహసిల్దార్ కే. సత్యం, ఈఓపీఆర్డి ఉమ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకార్యాలయాలలోనికి వెళ్లడం మంచి సంప్రదాయం కాదు

విసి ల వ్యవస్థపై ఆరోపణలు సరికాదు
మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం : ప్రజాప్రతినిధిగా ఉన్న వారు రాజకీయ పార్టీలు కార్యాలయాలోనికి వెళ్లి నిర్మాణాలను పరిశీలించడం సరికాదని మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ అన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇటువంటి సంస్కృతి ఎప్పుడూ చూడలేదన్నారు. విజయ నగరంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అశోక్ గజపతిరాజు రాజు సీనియర్ నాయకులు కూడా ఈ విధంగా వ్యవహరించలేదన్నారు.ఆయన హయాంలో కానీ మా హాయమలో కానీ ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి లేదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు ప్రభుత్వం అధికా రంలో వున్నవారు విచారణ జరిపి అక్రమమైతే చర్యలు తీసుకోవచ్చు తప్ప ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వందలమంది వెంట బెట్టుకొని కార్యాలయాలను పరిశీలించే సంప్ర దాయం మంచిది కాదన్నారు. ఇటువంటివి మానుకో వాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. ఇటీవల కాలంలో చోటు చేసుకున్నరెండు మూడు ఘటనలు బాధకలిగించాయన్నారు.అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకులు అత్యుత్సాహంతో పార్టీ కార్యాలయాలు పరిశీలించడం ,వైస్ ఛాన్సలర్లపై విమర్శలు చేయడం జరిగిందన్నారు. మా పార్టీ కార్యాలయం కొన్ని రకాలు అనుమతులు లేవని వాటిని వారం రోజుల లాగా సమాధానం ఇవ్వాలనీ నోటీసులు ఇవ్వడం జరిగిం దన్నారు. వారం రోజుల్లో దానికి సమాధానం ఇవ్వడం జరుగుతుందనీ,సమాధానం చెప్పిన తర్వాత దానిపై అధికారులు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఎమ్మెల్యే వైసీపీ కార్యాలయాన్ని చూసేందుకు వెళ్ళడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రతినిధులువందల మందినీ వెంట పెట్టుకొని వెళ్ళడం సరికాదన్నారు. అదే విధంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లపై వస్తున్న ఆరోపణలు వాస్తవమైనవైతే ఏ ప్రభుత్వ మూ ఉపేక్షించదన్నారు. .వ్యవస్థ మీద విమర్శలు మానుకొని వాళ్ళ ప్రభుత్వమే అధికారంలో ఉంది విచారణ జరిపి చర్యలు తీసుకోవచ్చన్నారు.

ఇప్పటికీ మూడు రాజధానులే...

ఇప్పటికీ తాము మూడు రాజధానులు కే కట్టుబడి ఉన్నామని మంత్రి బొత్స అన్నారు..మా పార్టీ విధానం మారితే అపుడు చెబుతామన్నారు. ఇప్పటికైతే మూడు రాజధానులు మా పార్టీ విధానమనివిలేకర్ల అడిగిన ప్రశ్నకు స్పష్టత నిచ్చారు. అదే విధంగా ఏప్రిల్ నెలాఖరు నాటికి రిటైర్మెంట్ లు కలుపుకుని 6100 పోస్టులు గుర్తించామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగా 16000 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చారో తెలియాల్సి ఉందని అన్నారు. మెగా డిఎస్ సి అంటే 25000పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తారని ఆశించామన్నారు. పార్టీ కార్యాలయాలు మీద ఏ పార్టీకి చెందిన వారైనా దాడి చేయడం సరికాదన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఇటువంటి ఘటనకు జరిగితే అది సరి కాదని ఆ రోజు చెప్పడం జరిగిందన్నారు.

జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు రావటం ఆనందదాయకం

- భూములిచ్చిన రైతులతో చర్చించి న్యాయం జరిగేలా చూడాలి
- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జిందాల్ భూములలో ఎంఎస్ఎంఈ పార్కు రావటం ఎంతో ఆనంద దాయకమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వ్యాఖ్యానించారు. ఎస్.కోటలోని రఘురాజు నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ బొడ్డవర పరిసర ప్రాంతాలలో జిందాల్ కంపెని గత పదహారేళ్ల క్రితం సేకరించిన భూములలో ఈ ప్రభుత్వంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసేందుకు జిందాల్ యాజమాన్యం ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. దీనివలన చుట్టుపక్కల ప్రాంతాలు ఎంతో అభివృద్ధి జరగటంతో పాటు ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన జరుగుతుందని గుర్తు చేశారు. కాగా ఆదివారం ఉదయం సంబంధిత మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని స్థానిక రైతులతో కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిందాల్ పరిశ్రమ ఏర్పాటు కోసం ఎవరయితే భూములు ఇచ్చి ఉన్నారో వారికి తగున్యాయం చేయాలని, వారికి ఉద్యోగ కల్పన కల్పించాలని, రైతుల సమస్యలను ప్రభుత్వం, కంపెనీ వారితో చర్చించి వారికి తగు న్యాయం చేయాలని మంత్రిని కోరిన విషయాన్ని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, ప్రస్తుత ఎంపీపీ సండి సోమేశ్వరరావు, నాయకులు మురళి రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి నుండి అర్ధాంతరంగా నన్ను సస్పెండ్ చేశారు : ఎమ్మెల్సీ

రఘురాజు తన ఎమ్మెల్సీ విషయంలో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడే ముందురోజున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్యాయంగా నాపై ఆరోపణలు చేసి అర్ధాంతరంగా నన్ను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. నేను ఎటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడలేదని, టీడీపీ కండువా వేసుకోలేదు, సొంత పార్టీపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదు.. నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. అయినప్పటికీ వైసీపీ నాపై చర్యలకు ఉపక్రమించటం పట్ల తోటి ఎమ్మెల్సీలు ముక్కున వేలేసు కున్నారని ధ్వజమెత్తారు. ఈ ఉదంతంపై కోర్టుకు వెళ్లానని, ఆరు వారాలు పాటు ఎటువంటి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, ఎటువంటి తప్పు చేయని నాకు తప్పక మళ్లీ ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, అందుకే నా సేవ చూసే నా వెంట అభిమానులు ఉన్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వివరించారు.

మంత్రి శ్రీనివాస్ కి జిందాల్ కు భూములిచ్చిన రైతులతో కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

ఉచిత యోగ శిక్షణ తరగతులు



విశాలాంధ్ర-రాజాం: వికాస తరంగిణి రాజాం వారి ఆధ్వర్యంలో ప్రముఖ యోగ గురువు టి.టి.వి రమణమూర్తి (బుస్కీ మాష్టారుచే) తే 02-07-2024 ది మంగళవారం నుండి తే 11-07-2024 ది గురువారం వరకు ఎ మొదటి బ్యాచ్ (అందరికి) ఉదయం 5 గం?ల నుండి గం? 6-30 ని?ల వరకు రాజాం తెలగావీధిలో గల శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ నందు, రెండవ బ్యాచ్ (స్త్రీలకు మాత్రమే) సాయంత్రం 5గం?ల నుండి గం౹౹ 6-30ని?ల వరకు వికాస తరంగిణి కార్యాలయం, (బుస్కీ మాష్టారు మేడపైన) ప్రశాంతి నగర్, శ్రీకాకుళంరోడ్, రాజాం నందు నిర్వహించబడును. ఆశించదగిన అంశములు :-1. ప్రశాంతమైన వ్యక్తిగత, కుటుంబపరమైన జీవన విధానము. 2. ఆధ్యాత్మికత, సేవాభావం అలవడును. 3. ఒత్తిడి నివారణ, ఏకాగ్రతను అభివృద్ధి పరుచుకోవడం. 4. మానసిక సమస్యలు అతిక్రమించడం. 5. అధిక బరువు తగ్గించబడును. 6. మధుమేహము, రక్తపోటు, ఆస్మా క్రమబద్ధీకరించబడును. 7. ఎక్కువ కాలం శక్తివంతముగా పనిచేయడం జరుగునని వికాస తరంగిణి ప్రతినిధులు వాకచర్ల వెంకట పైడిరాజు, మురుపాక గణేష్, గడే అప్పలనాయుడు తెలిపారు.